తండ్రి నన్ను తిట్టిపోసేవాడు. ఏంచేస్తాను నా ఖర్మం—

నేను యువకులను జూచినప్పుడల్లా నాహృదయమందలి రక్తము పొంగి వేడితరంగములుగా రక్తనాళములలోకి ప్రవహించేది. నాదేహము జ్వరమువచ్చినట్లయ్యేది ప్రపంచాన్ని మరచేదాన్ని, నే నేమాదిరిగాయున్నానో నాకే జ్ఞాపకం యుండేది కాదు. తెగబడేదాన్ని. మరల ప్రపంచం ఏమనకుంటుదో అని భయం.........

నాజీవిత చరిత్రఅంతయు మీాకుదెలియపర్చాను. ఇట్లు తెలియపర్చటం తప్పంటారా? ఒప్పంటారా?

---

# నా హోలిడే లైఫ్.

మ॥ వెం॥ సుబ్రహ్మణ్యం.

అవి వేసవికాలపు శెలవుదినములు. కాలక్షేపానికి జేరుకున్నాం కాకినాడబస్తీ నేనూ మా మేష్టారబ్బాయి రంగయ్యాయున్నూ. చుట్టుపట్ల హోటలేదని వాకబుచేస్తే అంకమ్మ హోటలని తెలియ వచ్చింది. వెళ్లేం ముక్కుకు సూటిగా. హైరోడ్డున మేడయింటి అరుగుమీాద పచారు చేస్తోంది ఒకాఆవిడ. పండరుఫేసు, హైరోడ్డు క్రాపు లామొగదువ్విన పాపిడి, పాపిటికి సాయం తోకజడ, తళుకుల్లానె చంకనరాలు, చమ్కీలాంటి లోలకులు, ఆచెమటచే తడిసిన మెడక్రింది భాగం పూర్తిగా కనబడుతూ భుజాల పైకంటా యున్న గ్లాస్కోరవికె, చీరె. నడచినప్పుడల్లా పది విరుగులు, అపద్దేన్మిదేళ్లలోపు పైలావచ్చేసు పడుచుతనం, అజారిపోకుండా యున్న పైటకొంగు అస్తమానం సర్దుకుని కులకడం, ఆచెమట పోసిన కొద్దీఅద్దకం అద్దినట్లు అవయవాలు కనిపించడం, ఆసంసారో సానో తెలియని వైఖరి, ఆలాంటప్పుడు హైరోడ్డుమీాద జనం అంతాతిరిగి తిరిగి చూశారంటే ఆవిడకేసి, చూడరా మేమిటిమరి?

రంగయ్య:—యిదేంటోయి! భోగం వాళ్లవీధికి

నేను:—ఆగు. తొందరా నువ్వూను. ఆఅరుగు మీాద వ్యక్తిని.........

రంగయ్య:—పచ్చి భోగంవాళ్లు! వాళ్లతో నా సంభాషణ చూసినవాళ్లు.

అంతలో యింటి పైభాగంగా కుడి వైపున ఓబోర్డు కనిపించింది వ్రేలాడుతూ "శ్రీమన్ వెంకటేశ్వర్ లాడ్జింగు, బోర్డింగు కాఫీ భోజన హోటలున్ను లిమిటడ్, కాకినాడ" అని మావాడు చదివేశాడు.

రంగయ్య:—అంకమ్మ హోటలు కాదూ, మనం వెళ్లడం?

నేను:—ఊ. వుండు. అడిగిచూద్దాం యీావిణ్ణే,

అడ్డబుడ్డశాస్తుల్లుగారి ఆరో పెళ్లిపెళ్లాం అంకమ్మ. అంతాపోగుచేసి అరవైతొమ్మిదేళ్లే శాస్త్రిగారి వయస్సు. శాస్త్రిది మొదటినుంచీ కాకినాడే. లేనిసంసారమైనా ముట్టోనట్టో యెత్తి పిల్లల్ని పెంచుకుందామనే భార్యామాటలు పెడచెవిని బెట్టి ఆరుపచ్చకాగితాల కాసపడి, కన్నకూతురు గొంతుక అడ్డంగా కోశేశాడు అంకమ్మతండ్రి. ఆరేళ్లఅంకమ్మనిఅరవై యేళ్లవానికి


కట్టబెట్టేశాడు. ఎల్లాగో అల్లాగ నాలుగు కాయలు కాయక పోతాయా వంశం నిలబడుతుంది. అని ఆశపడి పెళ్ళాడేడు శాస్త్రి.

పల్లెటూరువారి ఆడబడుచైనా పట్టణవాసాని కొచ్చిన కొన్నాళ్ళకే టవున్ పిల్లయిపోయింది అంకమ్మ. మునుపుచూసినవాళ్లు యిప్పుడామెను ఆనవాలు పట్టలేరు. చారెడు పసుపురాసుకొని, కాసంత కుంకుమబొట్టు, తీర్చిన కొప్పుపెట్టుకొని కలకల లాడుతూండే పునిస్త్రీపడుచు కాకినాడకువచ్చిన కొత్తరికంలో అంకమ్మ. కాళ్ళకిఅందెలు కడియాలు, వేళ్ళకుచుట్లు, మట్టెలు ధరించి పార్వతీ దేవల్లేవుండేది. యిప్పుడో అన్నీ మోటయేయి! బోడికాళ్ళు, బోడిచేతులు, విరిగ్గొట్టిన మంచం కోడులాగ! మైలముఖంతో సువాసినో, లేటుసువాసినో తెలియకుండా అపుటుడేటు కాకినాడ ఫేమస్ ఆడదయిపోయింది. యింక చెప్పడానికేముంది. మొగుడుమాత్రం మోటవమగవానా! క్రమంగా సున్నితం బలిసింది. అంతాగ్లాస్కోలు, వాయిలు, సిల్కులుమీద నడుస్తోంది టవునులో.

తోగ్గా ముస్తాబయి సాయంత్రము ఆరుగంటలకల్లా బీచ్కి షికారుచేయడం అభ్యాసం అంకమ్మకు.

అంకమ్మ హోటలు మేడమీద గదిలో మకాంవేసాము. అందరూ కాలేజీ స్టూడెంట్సు ఎక్కడ కుర్రాళ్ళు యేకారణంచేతోగాని యిక్కడికేట్లు మిగతా హోటళ్ళ కేట్లుకంటె జాస్తీఅయినా స్టూడెంట్సు మాత్రం యిక్కడికే వస్తారు. ఓసారివచ్చిన వాళ్లుమాత్రం తిరిగీ వెళ్లిపోరు. మకాం మేడమీద గదుల్లోనే! అంకమ్మ కాలుపెట్టిన వేళావిశేష మేమోగాని శాస్త్రీజీకి ఫైలు హెచ్చింది. లాభాలుమీద లాభాలు! ఆపాట్ని "శ్రీమన్ వెంకటేశ్వర్ లాడ్జింగు etc, etc, " అని లిమిటెడ్ చేయించేశాడు శాస్త్రి. కాని అంకమ్మ పేరుకీర్తులు పూళ్ళపూళ్ళ వ్యాపించడం చేత అంకమ్మ హోటలనే వాడుక.

తెల్లవారి 7 గంటలయ్యేటప్పటికల్లా లైటుగా టిఫిన్ తీసుకొని సేనూరంగయ్యా యున్నూ యీజీచైర్సులో కూచున్నాం క్రింద హాల్లో. శాస్త్రీజీ మాపక్క కుర్చీలో కూచున్నాడు. ఓచేత్తో చెంబూనీళ్లు రెండోచేత్తో వెండిపువ్వుల పీట తీసుకుని వచ్చింది అంకమ్మ. భర్తపాదాలుపీటమీద వుంచింది. చెంబులో నీళ్లుపోస్తూ పాదాలు కడిగింది. ఆపాదాలు కడిన నీళ్లు తలమీదజల్లుకుంది. రెండుపాదాలు అద్దుకుంది ముమ్మారు. నమస్కారం చేసింది. భర్తకు ప్రదక్షిణం చేసింది. " సెలవా యీదాసికి, మహాత్మా? " అని భర్తవద్ద శెలవుతీసుకొని లోపలికి వెళ్లిపోయింది.



శాస్త్రీ:—మూశారా, కీర్తయినా అపకీర్తయి నా ఆడదేసుమండీ తీసుకురావడం.

నేను:—అవునండి.

శాస్త్రీ:—యీకాలంలో గూడా పతివ్రతలు న్నారు సుమండీ లేకపోతే యీసూర్యుడు చంద్రుడు గతులు తప్పరా ?

నేను:—కాదాఅండి.

శాస్త్రీ:—వట్టి అమాయకురాలు, యీకాల పుమనిషి కాదు. యింట్లో ఒకాళ్ళు పాదం పెట్టిన వేళావిశేషమండీ, సిరికైనా సంపత్తు కైనా.

నేను:—యిల్లుచూసి యిల్లాలిని చూడమన్నా రుపెద్దలు

(యింతట్లో శాస్త్రీకి నల్లమందు వేళై లోపలి కెళ్లిపోయేడు)

రంగయ్య:—మూశావా? యేమి అపతిభక్తి!

నేను:—ఆ-చూశాను పగలు అసలు మొగుడు భక్తి.


రంగయ్య:—పతిభక్తికి మూలం యీఅడావిడి, యెందుకు ?

నేను:—యింతావుండాలి. యెంత పతిభక్తో అను కోవాలి చూసినవాళ్ళు

రంగయ్య:—భర్తయే దేముడని మనస్పానమ్మ తేచాలదా ? మనశ్శుద్దిగల పతిభక్తికెందు కింత డాబుసరి ?

నేను:—తానుచేసే కానిపనులనుకప్పిపుచ్చుటకు

టంగున తొమ్మిది కొట్టేటప్పటికల్లా అంకమ్మ శాస్త్రీని క్రిందగదిలో పరుండబెట్టిన తరువాత ముస్తాబై మేడమీదతనగదిలోకి వెళ్లిపోతుంది. అ క్కడ కాలక్షేపం స్టూడెంట్సుతో పేకాటో! చ దరంగమో! కేరంబోర్డో మరేదోఆటో? కొత్త నాటకం వచ్చినప్పుడల్లా స్నేహితులతో సిద్ధం యీవిధంగా కలిసిపోయింది స్టూడెంట్సు స్నేహి తులతో.



ఓరోజురాత్రి 9-30 గంటలవుతుంది. నేను గదిలోపరున్నా మేడమీద స్టూడెంట్సు గొల్లు మన్నారు! యేంటిరాయిదని యివతలకువచ్చాను చూద్దునా. అంకమ్మ చదువుతోంది. చుట్టూస్నే హితులున్నారు. కొత్తమోస్తరు నాటకం పేపరు యీక్రిందివిధముగా చదివింది

వచ్చినది !                    వచ్చినది !!

ఎప్పుడు వచ్చునాయని కళ్లు కాయలుకాచు లాగ కనిపెట్టకొనియున్న,

రం గే లీ దా సు.

(సుహాకవి పనికిమాలిన పాపారాయ విరచితం)

బొంపాయి నాటకసమాజము వారిచే

ప్రదర్శింపబడును.

— సప్రసిద్ధ నటసమ్మేళనం —

మంచితరుణం !                    మించిన దొరకదు !!

ఆలశించిన ఆశాభంగం !!!

యిందు స్త్రీపాత్రలు స్త్రీలే ధరింతురు.

రంగేలీదాసు:—నిజాం, బొబ్బిలి, మైసూరు, సం స్థానములలో మెప్పుబడసి, ఓహో అనిపించు

కొని, సువర్ణఘంటా విరాజమాను లయిన రంగరత్న మేష్టరు పిలకా ధర్మారావు, ఎమ్. ఏ, ఎమ్. ఎల్., సి. ఎన్. జి. గారే యీపాత్ర ధరింతురు. వీరిపేరు ఆంధ్రలోకమునందంట ప్రఖ్యాతిగన్నది.

గప్‌చిప్‌రావు (దాసుకొడుకు):—సంగీతవిద్వాన్ మేష్టర్ గానాల గార్ధభరావు. ముక్కుపచ్చలారని పదియేండ్ల బాలుడు. ధృవ, గోపాల్, మున్నగు పాత్రలు ధరించి మీా మెప్పువడసిన బాలరత్నం. వీరిగాత్రం మీారందరెరిగినదే గాన వీరివిగా వ్రాయనవసరంలేదు.

మూర్తి (దాసుగురువు):—రంగమార్తాండ, నటశేఖర, గానవిశారద, మేష్టర్ జోడుదెబ్బల జోగయ్యశాస్త్రి బి. ఏ, గారు.

వెంకడు (దాసుడాఫర్):—నటరాజ, మేష్టర్ చేవలకరాబీ ఎమ్. ఏ. ఎల్. టి, గారు వీరి హాశ్యం వినితీరవలసినదే వ్రాయడం మాచేత గాదు.

మోహిని (దాసువుంపుడుకత్తె):—మిస్ బాయమ్మ

రత్నం (దాసుభార్య):—సినీమాయాక్టర్ మిస్, బోషాణం.

—♦ కథాసంగ్రహము ♦—

యీకథ మీారందరెరిగినదే గాన వ్రాయనవసరములేదు.

షరా:—మేనేజరుగారి యిష్టం అనుసరించి ప్రోగ్రాము మార్చబడును. ఒకవేళ యేకారణంచేతైనా నాటకం ప్రారంభం కాకపోయినా టిక్కెట్లుకొన్నవారు చెడవలసిందే. సొమ్ము వాపసు యివ్వబడదు మేనేజర్‌గార్కి యిష్టంలేనివారలను నాటకంలోనుంచి వెళ్లగొట్టుటకు కంపెనీవార్కి సర్వాధికారం వుంచుకోవడమైనది. మాయిష్టంపైని నాటకంలో సిగరెట్లు, బీడీలు తాగవచ్చును. చుట్టలను మాత్రం కాల్చరాదు.

—ః రేట్లు ః—

సోఫా 4–0–0, గ్యాలరీ 3–0–0, బల్ల 1–8–0 కుర్చీ 0–8–0, రిజర్వుడు 0–2–0.

స్త్రీలకు ప్రత్యేకం:—పై రేట్లే.

కాకినాడ.

వెర్రి వెంకయ్య అండ్ సన్సు'

మేనేజర్సు

మెస్సర్సు బైతు కన్నయ్య అండ్ కో.,

ప్రెసిడెంట్సు.

బొంబాయి నాటకం వారి రంగేళీదాసు కొత్తగావచ్చిన నాటకం అవడంచేత అంకమ్మ స్టూడెంట్సు ఫ్రెండ్సు 9 గంటలకే బయల్దేరేరు. యిది తమాషా నాటకం లాగుందిరోయి, మనం వెళదామని రంగయ్య నేనూ యెక్కాం రెండో బండిలో, టంగున 10 గంటలు కొట్టేటప్పటికల్లా ప్రారంభం అయింది నాటకం. పిలకాధర్మారావుగారి పార్టుఅయింది. తర్వాత గార్ధభరావు గారిది. యేంకారణంచేతో గాని గార్ధభరావుగారు రాలేదు. యెవరో కొత్తాయన యాక్టుచేయడం మొదలెట్టే టప్పటికల్లా గుసగుసలు మొదలెట్టాయిజనంలో, Stop, shut up, getdown అని కేకలు వినిపించేయి స్టూడెంట్సు Row లో. యింకా ఆయన ఆగనందున, you fool, get-down అని గొల్లుమన్నారు. అంతట సమాజం వారిలో నాయకుడు, పిలకాధర్మారావు, స్టేజిపైకి వచ్చేడు రెండుచేతులు జోడించి "క్షమించుడు, నాయనలారా! అమ్మలారా! గార్ధభరావుగార్కి యివ్వేళ fever & headache గావుంది. అంచేత వారిస్థానే తాడి జానయ్యగారు Act చేస్తూన్నారు." పేపర్లో రాసినదొకటి చేసేది

డువని యింకోటీనా అని స్టూడెంట్సు రోలో నుంచి కేకలు వినిపించేయి. అల్లరెక్కువయింది. స్టేజిమీద కెళ్లి పడ్డారు. మొత్తగాలన్ని పంపిచారుసమాజం వారిని. అపాట్ని భత్తాలునాసొచ్చి కుండలు డింకీలు కొట్టేయి సమాజానికి. హోటలికి వెడదామంటే, తన్నీడ్చినా ఒకాడిదగ్గరా పైసాలేదు. యేంచేద్దావురా భగవంతుడా అనుకున్నారు. ముసిసి పార్టీవారు లడాయించారు పన్నుకి, పిలకా ఆయన వుంగరం, చేవలకరాబీగారి దుద్దులు, వెర్రివెంకయ్యగారి రిస్టువాస్ తాకట్టుపెట్టి, పన్నుచెల్లించి, యింత పిండాకుడు తిని ప్రాణాలతో యింటికి జేరుకున్నారు. అయ్యా! యివండీ! నాటకం కంపెనీ ముచ్చట్లు! యీహాశావిడిలో యెట్లో యువతీలపడి జేరుకున్నాం మాసొసైటీబసకి.

---

# చేతులో యువతులుంటే…?

పి. వి. సత్యన్నారాయణమూర్తి రాజు.

అక్కడికీ మొత్తుకున్నాడు మానాన్న "హాస్టలులో ప్రవేశించొద్దు, వార్డు (వార్డనులెండి) గుమాస్తాలాలోచి అయి డబ్బు కూడబెట్టకుని కుర్రాళ్ల నెత్తినేసి రుద్దుతారు. అందుచేత యితర హోటలులో హాస్టలులో కంటె చవగ్గావుంటుంది. క్రితంయేడు చూచావా. సుబ్బయ్యగారికొడుకు స్నేహితుడెవడో చుట్టకాలుస్తూ హాస్టలులో కొస్సే సుబ్బయ్యగారి కొడుక్కి అయిదురూపాయిలు జుల్మానా వేశారు. నానాగోడవగానూ వుంటుంది" అని

ఈనుసలి ముండాకొడుకు ధనలోభత్వంచేత నలాగే యెడుస్తాడు అని తలపిసుకొద్దీ ఇంటరు ప్యాస్ అవగానే హాస్టలులో ప్రవేశించాను.

మొదటి సంవత్సరం బాగానే గడిచింది.

రెండో సంవత్సరం మొదటి రోజుల్లో హాస్టలుగుమాస్తా కుదరలేదు. అందుచేత నాలుగురోజుల కొకళ్లవంతున బజారికి పోయి కావలసిన కూరలు వగైరాలు తెచ్చేవాళ్లం. ఒకరోజున నేను బజారికిపోయి కొన్నిసరుకులు కొని వాటితోబాటు పదివీశెల ఏడలం నెయ్యి కూడా తెచ్చాను. బజారినుంచి వచ్చేసరికి వార్డనుగారు లేకపోవడంవల్ల సామానంతా వార్డనుగారింట్లో పెట్టి ఆయనొచ్చాక స్టాక్ రూమ్ లోనకి ట్రాన్సఫరు చేస్తున్నా.

ఎందుచేతనోగాని నేతిడబ్బా తేలికగా కనిపించింది. తక్షణం అడబ్బా పక్కనున్న కిరాణాదుకాణంమీద తూనిక వేయిస్తే డబ్బాతోసహా యెనిమిదివీశెల మూడేబులాలుంది. డబ్బాపట్టించుకుని హాస్టలులోకొచ్చి సుందరం గదిదగ్గరనిలువబడి "ఒరేయి సుందరం వార్డనుమూడు వీశెలనెయ్యి కొట్టేశాడురా. ఇలా యెంతకాలంనుంచి చేస్తున్నాడో" అన్నా. వార్డను సుందరం గదిలోనే వీపు నాపై పుతిప్పి నిలబడ్డంచేత వార్డనుని చూడలేక పోయాను.

"ఎంత బీదవాళ్లైన మాకు కూడా కొంచెం డిగ్నెటీ స్టేటస్ అనేవి వున్నాయోయి కిష్టారావు. నంటబాహ్మాశీనన్నట్టు అంత తొంద